

## శ్రీసిటీలో సైబర్ సెక్యూరిటీపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - వరదయ్యపాలెం

సైబర్ క్రైం, సైబర్ సెక్యూరిటీపై శ్రీసిటీలో అవగాహనా సదస్సు శుక్రవారం జరిగింది. జిల్లా పోలీసు శాఖ, సైబర్ నేర విభాగం, శ్రీసిటీ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ పరిశ్రమల ఐటి, మానవ నరుల మేనేజర్లకు అవగాహన కల్పించారు. హైదరాబాద్‌లోని సైబర్ సెక్యూరిటీ నిపుణులు ఐఎల్ నరసింహారావు సైబర్ నేరాలు, బెదిరింపులు, నివారణా చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటీ సెక్యూరిటీ, విజిలెన్స్ విభాగాధికారి వై.రమేష్, డిఎస్‌పి పైడేశ్వరరావు పాల్గొన్నారు. శ్రీసిటీ సిఐ బివి శ్రీనివాసులు, శ్రీసిటీ పరిశ్రమలకు చెందిన 120 మంది హెచ్‌ఆర్ మేనేజర్లు, ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భారాలపై..
# సిపిఎం 'ప్రజాపోరు'

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ప్రభుత్వ భారాలపై 8-14 తేదీల్లో సిపిఎం చేపట్టిన 'ప్రజాపోరు' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పిలుపునిచ్చారు. సుందరయ్యనగర్‌లో ప్రారంభమైన 'ప్రజాపోరు' కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హామీల అమల్లో వైఫల్యం కనిపిస్తోందన్నారు. అధిక ధరలతో ప్రజలు అల్లాడుతుంటే, మూలిగే నక్కపై తాటికాయ పడిన చందాన కరెంట్ ఛార్జీల భారాన్ని మోపడాన్ని తప్పుబట్టారు. మహిళలకు ఉచిత ఫ్రీ బస్సు పథకం ఆలస్యం కావడంతో ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. నిరుద్యోగులకు ఉపాధి సౌకర్యం కల్పించాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి 14న కలెక్టరేట్ ఎదుట జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు టి .సుబ్రమణ్యం, ఎస్.జయచంద్ర, జి బాలసుబ్రమణ్యం, పి.సాయి లక్ష్మి, కె వేణుగోపాల్, పి.చిన్న, పి. బుజ్జి, ఆర్.లక్ష్మి, పి హేమలత, ఎం నరేంద్ర పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో కార్యదర్శి గంధం మణి ఆధ్వర్యంలో కరపత్రాలను, గోడపత్రికలను ఆవిష్కరించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, వెంకటేష్, గురునాథం, అన్వర్ బాషా, భారతి తదితరులు పాల్గొన్నారు. బిఎన్ కండ్రిగలో మండల కార్యదర్శి రమణయ్య ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఎస్.తిరుపతి, డి.సుబ్బయ్య, ఏసుదాసు, ధనంజయులు పాల్గొన్నారు. కెవిబిపురంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్దన్ ఆధ్వర్యంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. మండల కార్యదర్శి నాగరాజు, లక్ష్మయ్య, శంకరయ్య, వెంకటేశులు, బుజ్జమ్మ, నాగమ్మ పాల్గొన్నారు.

# లాయల్ టెక్స్‌టైల్ మిషన్ల తరలింపుకు 'చెక్'

### అడ్డుకున్న సిఐటియు కార్మికులు

ప్రజాశక్తి - నాయుడుపేట

తిరుపతి జిల్లా నాయుడుపేట మేనకూరు సెజ్ లోని లాయల్ టెక్స్టైల్స్ యాజమాన్యం కంపెనీలోని మిషన్లు, వస్తువులను కంపెనీ యాజమాన్యం ఎవరికీ తెలియకుండా వాహనంలో తరలిస్తుండగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు అడ్డుకున్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి శివకవి.ముకుంద మాట్లాడుతూ లాయల్ టెక్స్టైల్స్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు ఇవ్వాల్సిన చట్టపరమైన రాయితీలు ఇవ్వకుండా మూడు నెలల నుండి చర్చల పేరుతో వాయిదాలు వేస్తున్నారని, శుక్రవారం ఉన్నపళంగా లాయల్ కంపెనీ లో ఉన్న యంత్రాలను మిషన్లు తరలిస్తున్నారని తెలుసుకొని వెంటనే ఆగ్రహంతో కార్మికులు లాయల్ టెక్స్టైల్ గేట్లు వద్దకు వెళ్లి గేట్లను మూసివేసి లోపల ఉన్న వారిని బయటకు రానివ్వకుండా బయట ఉన్న వారిని లోపలికి పోనివ్వకుండా అడ్డుకున్నారు. దాంతో ఏమి చేయలేక ఆ కంపెనీ జిఎం సిబ్బంది వెనక్కు తిరిగి వెళ్లారు. తమకు రావాల్సిన చట్టపరమైన రాయితీలు ఇచ్చిన తర్వాతే లోపల ఉన్న వస్తువులు ఎత్తుకుపోవాలని, లాయల్ యాజమాన్య మొండి వైఖరి నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ, దీప, శివ, సుమతి, మణి, లావణ్య, వాణి, కష్ణవేణి, బుజ్జమ్మ పాల్గొన్నారు.

గేటు ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

# దేశానికి యువతే వెన్నెముక

### యువజన క్రీడాశాఖా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

### వేడుకగా 'యువతరంగ్-2024' ప్రారంభం

### త్వరలో వరల్డ్‌క్లాస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు భూమిపూజ

ప్రజాశక్తి - క్యాంపస్

యువత భవిష్యత్ కోసం సీఎం నారా చంద్రబాబునాయుడు దష్టి సారిస్తున్నారని, విజన్ 2047 లక్ష్యంతో రాష్ట్రాభివద్ధికి కషి చేస్తున్నారని యువజన, క్రీడాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీలో డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ ఎఫైర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన "యువతరంగ్-24" యూత్ ఫెస్టివల్ శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడుతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి యూత్ ఫెస్టివల్‌ను వారిరువురూ ప్రారంభించారు. ఈ సందర్భంగా 35 అనుబంధ కళాశాలల నుంచి విద్యార్థినీవిద్యార్థులు పాల్గొని నత్యప్రదర్శనలు, సాంస్కతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి యువతే వెన్నెముకని, యువత సన్మార్గంలో నడిచి భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలనే ఆశయంతో సీఎం చంద్రబాబు నాయుడు కషి చేస్తున్నారన్నారు. యువత డ్రగ్స్ మహమ్మారి నుంచి బయటపడాలని, పెడత్రోవ పట్టిన యువత మార్పునకు కల్చరల్, స్పోర్ట్స్ దోహదపడతాయన్నారు.

**తిరుపతి వేదికగా వరల్డ్ క్లాస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్**

తిరుపతి వేదికగా వరల్డ్ క్లాస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు త్వరలోనే భూమిపూజ చేస్తామని, క్రీడావేదికగా తిరుపతి ఎస్వీ యూనివర్సిటీని అభివద్ధి చేస్తామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. ఉద్యోగ కల్పనలో స్పోర్ట్స్ కోటాను 2శాతం నుంచి 3శాతానికి పెంచిన ఏకైక సీఎం చంద్రబాబేనని, ఒలింపిక్స్ క్రీడాకారుల ప్రోత్సాహకాలను రూ.70లక్షల నుంచి రూ.7కోట్లకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. అంతర్జాతీయస్థాయిలో మెడల్స్ సాధించిన క్రీడాకారులకు యూనిఫాం ఉద్యోగాల్లో డైరెక్ట్ రిక్రూట్మెంట్ అమలు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముందుకు శాప్ ఛైర్మన్ జెండా ఊపి యూత్ ఫెస్టివల్ ర్యాలీని ప్రారంభించారు. అలాగే యూనివర్సిటీ విద్యార్థులు ఫ్లాష్‌మాబ్ ప్రదర్శించి ముఖ్యఅతిథులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సీహెచ్ అప్పారావు, ప్రొఫెషర్లు నాదాల భూపతినాయుడు, పీవీ నరసింహ, రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల జోరు

### వేగంతో నిత్యం ప్రమాదాలు

### రాత్రిళ్లూ యథేచ్ఛగా రవాణా

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఉచిత ఇసుక విధానం కొందరు అక్రమార్కులకు ఫ్రీ లైసెన్సుగా మారింది. అందినకాడికి దోచుకోవాలన్న తాపత్రయం కారణంగా ఇసుక ట్రాక్టర్లను పరుగులు పెట్టిస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇసుక తవ్వకాలకు యంత్రాలను వినియోగించరాదనీ, రవాణాకు టిప్పర్లు లాంటి భారీ వాహనాలు వాడరాదని ప్రభుత్వం గట్టి నిబంధన విధించింది. అయితే మనుషులతోటే సాధ్యమైనన్ని ఎక్కువ ట్రిప్పులు తోలి డంప్ చేసుకోవాలన్న లక్ష్యంతో ఎలా పడితే అలా ట్రాక్టర్లను వేగంగా నడిపేస్తున్నారు. ఫలితంగా ప్రయాణీకులు ఇసుక ట్రాక్టర్లకు ఎదురుగా వాహనాలు నడపాలంటే బెంబేలెత్తిపోతున్నారు. ముఖ్యంగా రాత్రిళ్ళు ఇసుక ట్రాక్టర్ల వేగం ధాటికి పలువురు మతి చెందగా, కొందరు గాయపడ్డారు.

**వేగంతో నిత్యం ప్రమాదాలు**

నియోజకవర్గం పరిధిలోని శ్రీకాళహస్తి-పెద్దకనపర్తి, శ్రీకాళహస్తి-కాసరం మార్గాల్లో ఎక్కువగా ఇసుక ట్రాక్టర్లు తిరుగుతున్నాయి. స్వర్ణముఖి నదిలోని పూడి-పెన్నలపాడు, విరూపాక్షపురం, పెద్దకనపర్తి రీచ్ నుంచి పెద్ద సంఖ్యలో ఇసుకను తరలిస్తున్నారు. ఈ రెండు మార్గాలు సింగిల్ రోడ్లు కావడంతో ఇసుక ట్రాక్టర్ల వేగానికి ఎదురుగా వచ్చే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ తమను ఢీకుంటాయనే భయంతో కొందరు వాహనాలను అక్కడే నిలిపేస్తుండగా, ఇంకొందరు పంట పొలాల్లోకి వాహనాలను దింపేయాల్సి వస్తోంది. ఈ క్రమంలో పలువురు గాయాల పాలైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. శ్రీకాళహస్తి-పెద్దకనపర్తి మార్గంలోని కొత్త కండ్రిక సమీపంలో మూడు రోజుల కిందట ఇసుక ట్రాక్టర్లు ఒకదానితో ఒకటి పోటీపడి రావడంతో భార్యాభర్తలు తమ ద్విచక్ర వాహనంతో సహా పక్కనే ఉన్న బురద కయ్యలో పడిపోయారు. అటుగా వెళుతున్న వాహనదారులు వారిద్దర్ని రక్షించారు. ప్రమాదానికి కారణమైన ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లతో వాహనదారులు వాగ్వాదానికి దిగారు. అదేవిధంగా శ్రీకాళహస్తి-పెద్దకనపర్తి మార్గంలోని పూడి గ్రామం సమీపంలో బుధవారం రాత్రి ఇసుక ట్రాక్టర్ వేగానికి భయపడి ఇద్దరు గిరిజన దంపతులు పంట పొలాల్లో పడిపోయారు. ఆ సమయంలో స్వగ్రామానికి వెళ్తున్న తొట్టంబేడు టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు వారిని చూసి రక్షించి ఒడ్డుకు చేర్చారు. అదేవిధంగా పెన్నలపాడు వద్ద వరదరాజుల నాయుడు అనే వ్యక్తిని ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టడంతో బురద కయ్యలో పడి గాయాల పాలయ్యాడు. శ్రీకాళహస్తి-కాసరం మార్గంలోని దొమ్మరపాలెం వద్ద ఇటీవల వేగంగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న తొట్టంబేడు మండలం చియ్యవరం గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు మతి చెందిన విషాద ఘటన అందరికీ గుర్తుంది. ఈ నేపథ్యంలో తొట్టంబేడు పోలీసులు ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లకు రెండు రోజుల కిందట అవగాహన కల్పించారు. ఇసుక తరలింపు పగటిపూట మాత్రమే జరగాలనీ, వేగంగా నడపకూడదనీ, నిబంధనలు అతిక్రమిస్తే ట్రాక్టర్లను సీజ్ చేసి కోర్టుకు తరలిస్తామని హెచ్చరించారు. అయినా కొందరు ఇసుక ట్రాక్టర్లను వేగంగా నడుపుతున్నారు. రాత్రిళ్ళు యదేచ్ఛగా ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. ఇందులో కొందరు కూటమి నేతలు,కొందరు వైసీపీ నేతలు కూడా ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి ఉచిత ఇసుక విధానంలో జవాబుదారీ తనం ఉండేలా, ట్రాక్టర్ల వేగానికి అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

యథేచ్ఛగా తరలిపోతున్న ఇసుక ట్రాక్టర్ల హోరు

**కూటమి ప్రభుత్వానికి మచ్చ తెస్తే ఊరుకోం**

**గాలి మురళీ నాయుడు, టీడీపీ నేత**

శ్రీకాళహస్తి-పెద్దకనపర్తి, శ్రీకాళహస్తి-కాసరం మార్గాల్లో ట్రాక్టర్లు మితిమీరిన వేగంతో ఇసుకను తరలిస్తున్నాయి. ఫలితంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. కొందరు కూటమి ప్రభుత్వం పేరు చెప్పుకుని ఇసుక రవాణా చేస్తున్నారు. ప్రభుత్వానికీ, స్థానిక ఎమ్మెల్యేకి చెడ్డపేరు తెస్తున్నారు. అలాంటివారెవరైనా ఉపేక్షించం. పోలీసులు నిర్భయంగా వారిని కట్టడి చెయ్యాలి.

## వేదపాఠశాలను సందర్శించిన ఛైర్మన్ బిఆర్ నాయుడు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమలలోని ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం, ఎస్వీ గోశాలను శుక్రవారం సాయంత్రం టిటిడి ధర్మకర్తల మండలి ఛైర్మన్ బిఆర్ నాయుడు సందర్శించారు. ధర్మగిరికి తొలిసారిగా వచ్చిన సందర్భంగా ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ అవధాని టిటిడి ఛైర్మన్ కు వేద మంత్రోచ్చారణలు నడుమ వేదాశీర్వచనం నిర్వహించి సంప్రదాయ పూర్వకంగా స్వాగతం పలికారు. బిఆర్ నాయుడు మాట్లాడుతూ ఏదైనా సమస్యలను తాము పరిష్కరిస్తామని, మరోసారి విద్యార్థులందరిని కలుస్తానన్నారు. సనాతన ధర్మాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళాలన్నదే తమ ఉదాత్తమైన సంకల్పమని ఆయన పేర్కొన్నారు. అనంతరం తిరుమల గోశాలను సందర్శించి నవనీత సేవలో పాల్గొన్నారు. ఎస్వీ గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ రెడ్డి పాల్గొన్నారు. పెద్దజీయర్ మఠాన్ని టిటిడి ఛైర్మన్ సందర్శించి ఆయన ఆశిస్సులో తీసుకున్నారు. అనంతరం అఖిలాండంలో శ్రీ బేడి ఆంజనేయ స్వామికి పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు.

**అడిషనల్ ఈవో ఆకస్మిక తనిఖీలు**

తిరుమల అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి నారాయణ గిరి షెడ్లను శుక్రవారం వేకువజామున ఆకస్మిక తనిఖీ చేశారు. యాత్రికులకు భోజన, పాలు సకాలంలో అందుతున్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. శ్రీవారి సేవకులు భక్తులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. చలికాలం కావడంతో వేడి పాలు నిరంతరాయంగా అందజేయాలని అధికారులను ఆదేశించారు.

**ఐదుగురు సభ్యులు ప్రమాణ స్వీకారం**

టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులుగా శుక్రవారం ఉదయం ఐదుగురు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. వీరిలో వి.కష్ణమూర్తి, సౌరభ్ బోరా, పనబాక లక్ష్మి, సదాశివరావు, జ్యోతుల నెహ్రూ ఉన్నారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి చెంత టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్, వీజీవోలు సురేంద్ర , రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 'లక్షమందికి దర్శనం కల్పించడమే లక్ష్యం'

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

తిరుమల శ్రీవారిని రోజూ ప్రస్తుతం 70 వేల నుంచి 80 వేల మంది దర్శనం చేసుకుంటున్నారని, లక్ష మందికి దర్శనం కల్పించడమే తమ బోర్డు లక్ష్యమని టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఉన్న టిటిడి బోర్డు నాయీ బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. ప్రత్యక్షంగా నాయీ బ్రాహ్మణుల వత్తి పట్ల పూర్తిస్థాయి అవగాహన ఉన్న తనకు తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేసే నాయీ బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించే విధంగా బోర్డులో చర్చించి న్యాయం చేస్తామన్నారు. తిరుమల కాలినడక మార్గంలో సామాన్య భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలను కల్పించేలా బోర్డులో చర్చిస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు రుద్రకోటి సదాశివం, మునిబాల కుమార్, క్షౌరవత్తిదారుల సంఘం కార్యదర్శి గంగులప్ప, శంకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**శివుని దర్శించుకున్న కోటేశ్వర బాబు**

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

టీటీడీ బోర్డు సభ్యుడు కోటేశ్వర బాబు శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. ఆయనకు టిడిపి నేత కన్నలి ప్రతాప్ రెడ్డి స్వాగతం పరికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులు ఆశీర్వచనాలు పలకగా, ప్రతాప్ రెడ్డి ముక్కంటి తీర్థప్రసాదాలు జ్ఞాపికలు అందజేశారు.

### జవాబుదారీతనంతో విద్యుత్ విధులు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

వినియోగదారుల పట్ల జవాబుదారి తనంతో విధులు నిర్వహించాలని విద్యుత్ నియోజవర్గ ఫోరం ఛైర్‌పర్సన్ ఆంజనేయమూర్తి సూచించారు. ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ వినియోగదారుల సమస్యల విద్యుత్ అదాలత్ తిరుపతి టౌన్ డివిజన్ కార్యాలయం లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్ పర్సన్ శ్రీనివాస్ ఆంజనేయ మూర్తి, ఆర్థిక సభ్యులు కె. రామ్మోహన్ రావ్, సాంకేతిక సభ్యులు అంజనీ కుమార్ హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమంలో వినియోగదారులు వారు సమస్యలు విన్నవించారు. తిరుపతి టౌన్ డివిజన్ కార్య నిర్వహణ అధికారి విన్నకోటి చంద్ర శేఖర్ రావ్ పాల్గొన్నారు.

### పద్మావతి పార్కు అభివృద్ధికి రూ.15 లక్షలు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతిలో బైరాగి పట్టెడలో గతంలో టిటిడి ఏర్పాటు చేసిన పద్మావతి పార్క్ అభివృద్ధికి మునిసిపల్ కార్పొరేషన్ రూ.15 లక్షలు మంజూరు చేయడం పట్ల పార్కు వాకర్ అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ టి.జనార్ధన్ హర్షం వ్యక్తం చేశారు. నారపు రెడ్డి మౌర్య కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మొదటి సమావేశంలోనే ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పద్మావతి పార్క్ దుస్థితిని వివరిస్తూ అభివద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కన్వీనర్ టి. జనార్ధన్ వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు బైరాగి పట్టెడవాసులకు పద్మావతి పార్క్ పూర్తిగా ఆహ్లాదకరంగా వినోదాన్ని అందించేందుకు తోడ్పడగలదని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

వెలుగు శాఖ పరిధిలో పనిచేస్తున్న విఓఏ(సంఘమిత్రలు)లకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ సిఐటియు అనుబంధ వీఓఏ ఉద్యోగుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఎన్నికల హామీలను నెరవేర్చాలంటూ స్థానిక తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం వెలుగు వీవోఏలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకుడు గెడి వేణు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన మూడేళ్ల కాల పరిమితి జీవోను రద్దు చేయాలని కోరారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా వెలుగు శాఖలో పనిచేస్తున్న 28 వేల మంది వీఓఏల జీవితాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న నాలుగు నెలల బకాయిని విడుదల చేయాలని కోరారు. వీఓఏల ఉద్యోగ భద్రత కోసం హెచ్ఎర్ పాలసీ అమలు చేయాలనీ, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జెండర్ పేరుతో పురుష వీఓఏల తొలగింపుకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. ఇప్పటికే తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. వీఓఏలపై రాజకీయ వేధింపులు లేకుండా చూడాలనీ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం తహశీల్దార్ మధుసూదన్ రావుకు వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య పాల్గొన్నారు.

## తిరుపతి ఐఎంఏ నూతన అధ్యక్షులుగా డాక్టర్ ఆర్ఆర్ రెడ్డి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఐఎంఏ తిరుపతి శాఖ నూతన అధ్యక్షులుగా ఆర్ఆర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1600 మంది వైద్యుల సభ్యత్వంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న తిరుపతి ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. నూతన కమిటీ అధ్యక్షులుగా తిరుపతి ప్రసూతి ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ ఆర్ ఆర్ రెడ్డి, ఎలక్టెడ్ ప్రెసిడెంట్ గా శ్వేతా ఆసుపత్రి అధినేత డాక్టర్ ఏఆర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఈఎస్ఐ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్యాంబాబు, కోశాధికారిగా లెప్రసీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రెడ్డప్ప ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు గా వ్యవహరించిన సీనియర్ డాక్టర్స్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ కార్యవర్గం ఎన్నికల అధికారులుగా ఐఎంఏ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు, సీనియర్ వైద్యులు డాక్టర్ ఆనంద నాయుడు,ప్రముఖ వైద్యులు డాక్టర్ జనార్ధన్ వ్యవహరించారు. నగరం లోని ఓ ప్రముఖ హోటల్లో నిర్వహించిన ఈ కార్యక్రమం గత కార్యవర్గం అధ్యక్షులు డాక్టర్ జనార్దన్, కార్యదర్శి వెంకటరమణ తదితర కార్యవర్గం సమక్షంలో 2024- 25 వ సంవత్సరం తిరుపతి ఐఎంఏ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్ష,కార్యదర్శి, కోశాధికారులతో పాటు ఉపాధ్యక్షులుగా డాక్టర్ కే.సునీత,డాక్టర్ కే.ఎస్ శ్రీధర్ ఎంపిక కాగా జాయింట్ సెక్రటరీలుగా డాక్టర్ దామోదరం, డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ సాధన, డాక్టరు రూప్ కుమార్ ఎన్నికయ్యారు.

### యూనివర్సిటీల్లో పోస్టులు భర్తీ చేయాలి: ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - క్యాంపస్

రాష్ట్రంలో ఉన్నటువంటి 17 విశ్వ విద్యాలయాల్లో ఖాళీగా ఉన్నటువంటి బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) నేతలు డిమాండ్ చేశారు. ఎస్వీయూలో యూత్ ఫెస్టివల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి ఎమ్. రాంప్రసాద్ రెడ్డికి శ్రీ పద్మావతి అతిథి గహంలో ఎస్ఎఫ్ఐ నేతలు, పరిశోధకులు శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, మాధవకష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉన్నత విద్య మండలి చైర్మన్ గా ఉన్న ఆచార్య హేమచంద్రారెడ్డి అనుచిత నిర్ణయాల వల్ల విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య పూర్తి స్థాయిలో తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత విద్యలో పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం లేకుండా డిగ్రీ, ఉన్నత విద్యను భ్రష్టు పట్టించారని ఆక్రోశించారు. విశ్వవిద్యాలయాలలో పరిశోధన చేస్తున్న రెగ్యులర్ పరిశోధకులకు నెలకు 15వేల రూపాయల స్టైఫండ్ ఇవ్వాలని కోరారు. ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థుల ఖాతాలలో కాకుండా కళాశాల యాజమాన్యం ఖాతాలలో చేర్చాలని కోరారు. మంత్రి స్పందిస్తూ ఈ సమస్యలను సీఎం చంద్రబాబు దష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసే విధంగా కషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ అశోక్, వినోద్, నరేంద్ర, రీసెర్చ్ స్కాలర్ మాధవ్ కృష్ణ, నాయకులు వీరేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

### టీటీడీ విద్యాసంస్థలను బలోపేతం చేయాలి : ఆర్‌పిఐ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడపబడుతున్న దాదాపు 43 విద్యాసంస్థలను బలోపేతం చేసి నాణ్యమైన విద్యను అందించి, వేలాది దళిత, ఆదివాసి, ఇతర పేద విద్యార్థిని విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి పాలకమండలి ఛైర్మన్ బిఆర్ నాయుడు కృషి చేయాలని ఆర్‌పిఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి.అంజయ్య ఓ ప్రకటనలో కోరారు. ప్రస్తుత టెక్నాలజీకి అనుకూలంగా కొత్త కోర్సులను ప్రవేశపెట్టి, విద్యార్థుల అధిక సంఖ్యను దష్టిలో ఉంచుకొని కాలేజీలు ,హాస్టల్ భవనాలు నిర్మించడానికి ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. చిత్తూరు జిల్లా వాసి, రాజకీయ సామాజిక సాంస్కతిక రంగాలలో అపార అనుభవం కలిగిన బి.ఆర్. నాయుడు టీటీడీ విద్యాసంస్థలలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులను నియామకం చేపట్టి కార్పొరేట్ కళాశాలకు దీటుగా టీటీడీ విద్యాసంస్థలను తీర్చిదిద్దడానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేపట్టాలన్నారు.

## జాతీయ క్రీడా పోటీలకు సాయి విద్యానికేతన్ విద్యార్థి

బాలాజీని అభినందిస్తున్న సాయి విద్యానికేతన్ సిబ్బంది

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** గూడూరు పట్టణంలోని రాజా వీధిలో ఉన్న సాయి విద్యానికేతన్ పాఠశాల పదవ తరగతి విద్యార్థి బాలాజీ అండర్ -17 విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీమ్‌కు ఎంపిక య్యాడు. ఈ నెల 17వ తేది హర్యానాలో నిర్వహించే జాతీయ పోటీలకు రాష్ట్రం తరపున పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా పాఠశాలల్లో పలువురు ఉపాధ్యాయులు బాలాజీని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చైతన్య , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి మోటారుకు మరమ్మతు

తాగునీటి మోటారుకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

**ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ:** మండలంలోని పీవీ కండ్రిగ పంచాయతీలోని కృష్ణాపురం గ్రామ పంచాయతీలో మూడు రోజులుగా తాగు మోటారు స్టాటరు కాలి పోవడంతో గ్రామ ప్రజలు తాగునీటి కొరతతో ఇబ్బందికి గురయ్యారు. స్పందించిన గ్రామ సర్పంచి యనమల వెంకటమ్మ కుమారుడు యనమల ప్రసాద్ పాల్ చొరవ తీసుకుని తన సొంత వ్యయంతో కాలిపోయిన మోటారు స్టార్టర్లకు మరమ్మతు చేయించి తాగునీటి దాహార్తి సమస్యను పరిష్కరించారు. దీంతో పంచాయతీ సర్పంచి యనమల వెంకటమ్మకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**ప్రజాశక్తి -దొరవారిసత్రం:** దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని ఎంజెపి బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం వైద్య సిబ్బంది వైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. డాక్టర్ చైతన్య విద్యార్థులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. జ్వర పీడిత విద్యార్థులను వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. జ్వరం, విరోచనాలు సంభవిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు ఉన్న వారికి కాచి చల్లార్చిన నీటిని అందించాలని సూచించారు. శారీరక పరిశుభ్రత, చేతులు శుభ్రపరచుకోవడం వంటి అలవాట్లు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్, ఏఎన్ఎం డోరతి, శ్రావణి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఆశా వాలంటరీ మంజుల, గురుకులం నర్స్ మౌనిష పాల్గొన్నారు.

చిన్నగొట్టిగల్లులో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

**చిన్నగొట్టిగల్లు:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ నాగరాణి ఆధ్వర్యంలో భాకరాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల సహకారంతో విద్యార్థులకు శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బ్లడ్ గ్రూప్, హిమోగ్లోబిన్, తదితర పరీక్షలు నిర్వహించి వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ సంస్థ విఓ వై రవీంద్ర పాల్గొన్నారు.

## 'ఎస్‌సి కార్పొరేషన్, పథకాలను పునరుద్ధరించాలి'

**ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ:** ఎస్‌సి కార్పొరేషన్ పథకాలను పునరుద్ధరించాలి జై భీమ్ ఫౌండేషన్ చైర్మన్ పిట్టె సిద్ధేశ్వర్ ప్రభుత్వాన్ని శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండు చేశారు. ఏపీ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఎస్‌సి కార్పొరేషన్‌ను పునరుద్ధరిస్తామని, 2014లో లాగా 60 శాతం రాయితీతో రుణాలు మంజూరు చేస్తానని చెప్పారని ప్రభుత్వం ఏర్పాటై ఐదు నెలలుగా అయినా ఎస్సీ కార్పొరేషన్ గురించి, ఎస్‌సిల పథకాలు గురించి ఇప్పటివరకు పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుత వార్త ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లక్ష నుంచి మూడు లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తామని అందులో రాయితీ 50 వేలు అని వార్త హల్‌చల్ చేస్తోందని, ఈ వార్తను జై భీమ్ ఫౌండేషన్ ఖండిస్తోందని, ఎస్‌సిలకు రూ.60 వేలు రాయితీ రుణాలు మంజూరు చేయాలని డిమాండు చేశారు. ఎస్‌సిల పథకాలను ప్రభుత్వం మళ్లీ తిరిగి ప్రారంభించాలని లేని పక్షంలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

## రాష్ట్ర బేస్ బాల్ పోటీలకు మంగళం ట్రెండ్స్ విద్యార్థులు

రాష్ట్ర బేస్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** మంగళం పరిధిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎనిమిది మంది గుంటూరులో నిర్వ హించ నున్న అండర్ 17 బేస్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు నాయుడు తెలిపారు. గుంటూరు మండపాడులో నిర్వహించనున్న పోటీలకు పదవ తరగతి విద్యార్థులు జీవన్, శశికుమార్, సోమశేఖర్, పదవ తరగతి విద్యార్థిని హరిప్రియ, 9వ తరగతి విద్యార్థి శశి పాండు, 9వ తరగతి విద్యార్థినులు హర్షిత, జనని, యువశ్రీ ఎంపికయ్యారని పీడీలు రామకృష్ణ, సాంబశివరావు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి పాఠశాలకు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను కోరారు.

## ఘనంగా చినబాబు జన్మదిన వేడుకలు

చినబాబుకు సన్మానిస్తున్న టిడిపి నాయకులు

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :** చిత్తూరు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి, టిడిపి సీనియర్ నాయకులు మురళీమోహన్ ఏ చినబాబు జన్మదిన వేడుకలు పుత్తూరు పట్టణ టిడిపి నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ చినబాబు భవిష్యత్తులో మరెన్నో పదవులను చేపట్టాలని ఆకాంక్షించారు. నగరి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ టిడిపి అధ్యక్షులు గాలి శేషాద్రి నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ఎస్ ధనపాల్, పట్టణ తెలుగు రైతు అధ్యక్షులు ఎల్లంటి బాబు నాయుడు, లియోన్ జ్యూస్ ఫ్యాక్టరీ అధినేత గద్దం లోకాధ నాయుడు, టిడిపి నాయకులు మల్లారపు రమేష్, బీజర్ మురళీకృష్ణ, నైనార్ విక్కీ రాయల్, ఇ పి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## 'అవగాహనతోనే క్యాన్సర్ నివారణ'

**ప్రజాశక్తి - క్యాంపస్ :** అవగాహనతోనే క్యాన్సర్ నివారణ సాధ్యమని, ఈ ప్రధాన లక్షణాలతో క్యాన్సర్ నివారణ, ముందస్తుగా గుర్తించి చికిత్స తీసుకుంటే క్యాన్సర్‌ను నివారించవచ్చని కో ఆర్డినేటర్, మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసోసియేట్ డాక్టర్ ఏ కోసప్రభ పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రంలో పేరుపొలు పల్లె పంచాయతీ కొత్తూరు వారి పల్లె గ్రామ మహిళలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర సిబ్బంది డాక్టర్ ఎం జంగారెడ్డి, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టికాహారం అందించాలి: ఎమ్మెల్యే

**ప్రజాశక్తి -రామచంద్రాపురం:** పిల్లలకు పౌష్టికాహారం అందించాలని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. పాకాల సత్యమ్మ గుడి వీధిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని అంగన్‌వాడీ కేంద్రాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంయల్‌ఏ కొంత సమయం అంగన్‌వాడీ కేంద్రం పిల్లలతో ముచ్చ టించారు. అంగన్‌వాడీ సిబ్బందిని కేంద్రంలోని సమస్యలు అడిగి తెలుసు కున్నారు. వంటగది, మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్ లేక ఇబ్బంది పడుతున్నట్లు అంగన్‌వాడీ కేంద్రం సిబ్బంది ఎమ్మెల్యేకి వివరించారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పౌష్టికాహారాన్ని పిల్లలకు సక్రమంగా అందేలా చూడాలని ఆదేశించారు.

# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి: జడ్జి

చట్టాలు, హక్కులపై మాట్లాడుతున్న జిల్లా అదనపు జడ్జి శ్రీనివాస్ నాయక్

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** ప్రతి విద్యార్థి చట్టాలు-హక్కులపై అవగాహన పెంచుకోవాలని 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ సూచించారు. న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బీసీ సంక్షేమ బాలికల వసతి గృహంలో చట్టాలపై అవగాహనను శుక్రవారం నిర్వహించారు. చట్టాలు-హక్కులపై అవగాహన కలిగి ఉంటే సమాజంలో జరుగుతున్న బాల్యవివాహాలను నిర్మూలించవచ్చని న్యాయమూర్తి తెలిపారు. మహిళలపై జరుగుతున్న వేధింపుల నుంచి బయటపడి, సదరు వ్యక్తులకు శిక్షపడేలా చేయొచ్చని సూచించారు.

# శ్మశాన వాటిక ఏర్పాటు చేయండి..

### ఆర్‌డిఓకు వినతి

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :** రూరల్ మండలం తడుకు పంచాయతీ రంగుంట యానాది కాలనీ, మజ్జి గుంట గ్రామానికి శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని తిరుపతి ఆర్‌డి ఓ రామ్మోహన్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దళిత గిరిజన జిల్లా కార్యదర్శి వై నందయ్య మాట్లాడుతూ తడుకు లెక్క దాఖలా సర్వే నంబరు 272/2 లో గత నూరు సంవత్సరాలుగా శ్మశానం అనుభవంలో వుందని, ఆ భూమిని నా పట్టా అని ఓ రైతు ఇకపై శ్మశానం వేరే చోటుకు మార్చుకోవాలని బెదిరిస్తున్నారని తెలిపారు. స్పందించిన జిల్లా రెవెన్యూ అధికారి వెంటనే సర్వే నిర్వహించి అర్హులైన మజ్జిగుంట, రంగుంట కాలనీ వాసులకు శ్మశానం ఏర్పాటు చేయాలని పుత్తూరు డిప్యూటీ తహశీల్దార్ శేఖర్ రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఇ శ్రీనివాసులు, గ్రామస్తులు,బాలయ్య, నాగరాజు, వాళ్ళమ్మ, శేఖర్, గిరి పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన క్వాలిటీ సర్కిల్ ఫోరమ్ ఉత్సవాలు

**ప్రజాశక్తి - తిరుపతి:** క్వాలిటీ సర్కిల్ ఫోరమ్ ఆఫ్ ఇండియా తిరుపతి చాప్టర్ 10వ వార్షికోత్సవ పోటీ సమావేశాలు ఈ నెల 7, 8వ తేదీలో చైర్మన్ జగన్ మోహన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ముగిసిన ఈ కార్యక్రమానికి రాష్ట్రం నుంచే కాకుండా దేశంలోని వివిధ సంస్థల నుంచి దాదాపు 2 వేల మంది 303 బృందాలు హాజరయ్యాయి. వివిధ సమస్యలకు వారు కనుగొన్న పరిష్కారాలను, సాధించిన ఫలితాలను ఈ పోటీలలో వివరించారు. సమస్య, కనుగొన్న పరిష్కారాలు, ఫలితాలను న్యాయ నిర్ణేతలు, వారికి బంగారు, వెండి పతకాలు ప్రదానం చేశారు. అందులో మెరుగైన 20 బృందాలకు బెస్ట్ క్వాలిటీ సర్కిల్ అవార్డులను ప్రదానం చేశారు. క్వాలిటీ సర్కిల్స్ అమలు చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన 10 సంస్థలకి, నాయకత్వ ప్రతిభ ప్రదర్శించిన 15 మంది ప్రముఖులకు అవార్డులు ప్రదానం చేశారు. క్వాలిటీ సర్కిల్స్‌కి అమలు చేయడం లో వెన్నుదన్నుగా నిలిచి, అన్ని విధాలుగా సహకరించి వాటి విజయానికి సహకరించిన ఫెసిలిటేటర్లకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారిని సముచిత సత్కారం చేశారు. క్వాలిటీ సర్కిల్ ఫోరమ్ ఆఫ్ ఇండియా ,తిరుపతి చాప్టర్ స్థాపించడంలో ప్రధాన భూమిక పోషించి, దానికి ఆర్థికంగానూ, సంస్థాగతంగానూ, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన అమర రాజా గ్రూప్స్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ గల్లా రామచంద్ర నాయుడు గౌరవార్థం, ఆయన పేరు పై ప్రతిష్ఠాత్మకమైన డాక్టర్ రామచంద్ర నాయుడు గల్లా జీవిత సాఫల్య పురస్కారం అవార్డును ప్రవేశపెట్టారు, ఈ అవార్డుని డాక్టర్ జగదీష్‌కి మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి చేతుల మీదుగా ప్రదానం చేశారు.

# రైతుల అభివృద్ధే ధ్యేయం: ఎమ్మెల్యే

మాట్లాడుతున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**ప్రజాశక్తి - పిచ్చాటూరు:** రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. పిచ్చాటూరు సచివాలయంలో శుక్రవారం క్లస్టర్ ఇన్‌ఛార్జి మాజీ మార్కెటింగ్ ఛైర్మన్ ఇలంగోవ రెడ్డి చేతుల మీదుగా వేరుశనగ విత్తనాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ జిల్లాలో మొదట పిచ్చాటూరు మండలంలో వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. రైతుల వేరుశనగ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వ్యవసాయ శాఖ వారిని కోరారు. వేరుశనగ విత్తనాలు అవసరమైన రైతులు 40 శాతం రాయితీ మినహా ఒక బస్తా (30 కేజీలు)కు రైతు రూ.1,728లు, మినుము విత్తనాలకు 4 కేజీల బస్తాకు రూ.392 చెల్లించి తీసుకెళ్లవచ్చన్నారు. రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదిం చాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహమ్మద్ రఫీ, వ్యవ సాయాధికారి సంజీవ రెడ్డి, జయచంద్ర నాయుడు, పద్దు రాజు, రామచంద్ర రాజు, వాసు రెడ్డి, చిన్న రాయల్, భక్త రెడ్డి, ఢిల్లీ బాబు, ఆనంద్, రజిని, నాగరాజు, దొరవేలు అధికారులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి ఫొటో ఎక్కడ?: జనసేన

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** కూటమి ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పదవినిచ్చి గౌరవించిన సీఎం చంద్రబాబు ఫొటో మాత్రం వుంచి ఉప ముఖ్యమంత్రి పవన్ ఫొటో లేకపోవడం ఏమిటని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి వినుత కోటా ప్రశ్నించారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రోటోకాల్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో చంద్రబాబు, పవన్ ఫొటోలు పక్కపక్కనే దర్శనమిస్తున్నాయని అయితే తొట్టంబేడు వెలుగు శాఖా కార్యాలయంలో మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఫొటో పక్కన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఫొటోను పెట్టడం మరిచారని, అయితే ఆ శాఖ అధికారులు పొరపాటును మరిచారా..ఉద్దేశ పూర్వకంగానే అలా చేశారా? అన్నది తెలియాల్సి ఉందన్నారు.ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఫొటో లేకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని కోటా వినుత తెలిపారు.

# ప్రైవేట్ నర్సింగ్ కళాశాలల గుర్తింపును రద్దు చేయండి

### ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు బిసి విద్యార్థి సంఘం నాయకుల వినతి

**ప్రజాశక్తి - క్యాంపస్ :** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నిబంధనలకు విరుద్ధంగా నర్సింగ్ విద్యార్థుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేట్ నర్సింగ్ కళాశాల ల గుర్తింపును రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రాధికా రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. డాక్టర్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ తిరుపతిలో నియమ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న వికాస్, పుత్తూరులోని కేఎంఆర్, కేకేసి నర్సింగ్ కళాశాలలో కన్వీనర్ కోటా ద్వారా సీట్లు పొందిన విద్యార్థుల నుండి అడ్మిషన్, వివిధ రూపాలలో నిరుపేద కుటుంబాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని కళాశాలలు యాజమాన్య సీట్లను యూనివర్సిటీ నియమ, నిబంధనలకు విరుద్ధంగా అమ్మి లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారన్నారు. కొన్ని నర్సింగ్ కళాశాలలో మౌలిక సదుపాయాలు, సిబ్బంది లేకుండా అక్రమార్జనే ధ్యేయంగా నిర్వహిస్తున్నారన్నారు. సంబంధిత కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ఉచిత హెల్త్ కేర్ సెంటర్ ప్రారంభం

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే నాని

**ప్రజాశక్తి - రామచంద్రాపురం:** పాకాల మండలం దామలచెరువు పంచాయతీ పత్తిపాటివారిపల్లిలో మహాప్రస్థానా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ కేర్ సెంటర్‌ను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శుక్రవారం ప్రారంభించారు. ఉచిత భోజనశాల, రిహాబిలిటేషన్ సెంటర్‌కు భూమి పూజ చేసి, హెల్త్ ఏటియం మిషన్ ట్రైల్ రన్‌ను ప్రారంభించారు. ముందు పత్తిపాటివారిపల్లికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ట్రస్ట్ సభ్యులు, స్థానిక గ్రామస్థులు, పాకాల మండల నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మహిళలు, నాయకులు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందించి గజమాలలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని ట్రస్ట్ సభ్యులతో కలసి రిబ్బన్ కత్తిరించి హెల్త్‌కేర్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం అందరితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఉచిత డయాగ్నోస్టిక్ హెల్త్ కేర్ సెంటర్ ను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ లోనే మొట్టమొదట చంద్రగిరి నియోజకవర్గంలో మహాప్రస్థానా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డయాగ్నొస్టిక్ హెల్త్ ఏటీఎం హెల్త్ కేర్ సెంటర్ ను ప్రారంభించామని ఆయన తెలిపారు. హెల్త్ ఏటియం మెషిన్ ట్రైల్ రన్‌ను ప్రారంభించారు. పేదలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా ట్రస్ట్ ఏర్పాటు చేశామని సభ్యులు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఊటువంక, గుంత గాదంకి గ్రామాలకు సిసి రోడ్డు ఏర్పాటుకు దారి మార్గాన్ని పరిశీలిం చారు. గ్రామస్తులు సమస్యను ఎమ్మెల్యేకు వివరించారు. రోడ్డుకు, రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని అధికారులతో చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, నాయకురాళ్లు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి కృషి: ఎమ్మెల్యే

**ప్రజాశక్తి -రామచంద్రాపురం:** పాకాల పంచాయతీ పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. పాకాల పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులతో ఎమ్మెల్యే నాని శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకి ఎంపిడిఓ, సర్పంచ్ కస్తూరి, పంచాయతీ కార్యదర్శి మోతీ స్వాగతం పలికారు. ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సిబ్బందిని పేరు పేరునా పలకరించారు. పంచాయతీ కార్యాలయంలో సిబ్బంది కొరత అధికారుల దృష్టికి తీసుకెళతానని తెలిపారు. పారిశుధ్య కార్మికుల సమస్యలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళతానని ఎమ్మెల్యే నాని హామీ ఇచ్చారు. ఇళ్ల లేని పారిశుధ్య కార్మికులకు ఎన్టీఆర్ హౌసింగ్ ద్వారా ఇల్లు ఇప్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైన్స్ ప్రయోగాలపై ఆసక్తి పెంచుకోవాలి

విద్యార్థుల ప్రయోగ నమూనాలను తిలకిస్తున్న అధ్యాపకులు

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** విద్యార్థులు సైన్స్ ప్రయోగాలపై ఆసక్తి పెంచు కోవాలని నారాయణ కళాశాలల డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ పేర్కొన్నారు. గూడూ రు ధూర్జటి నగర్‌లో నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ లెవెల్ ప్రాజెక్ట్ ఎక్స్పోను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్ట్ నమూనాలను నారాయణ కళాశాలల డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ, ప్రిన్సిపల్ రవి ప్రసాద్ నాయుడుతో కలిసి పరిశీలించి వాటి ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్టు నమూనాలను చూసేందుకు పట్టణంలోని బాలాజీ, స్వర్ణాంధ్ర భారతి, డిఆర్‌డబ్ల్యు, కళాశాల నుండి విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను క్లాస్ రూములకే పరిమితం చేయకుండా, వారిని కొత్త పరిజ్ఞానం రూపొందించడంలో ప్రోత్సహించినట్లు అవుతుందని, ఈ ఎక్స్పో లో విద్యార్థులు రూపొం దించిన అనేక రకాల నమూ నాలకు కావల సిన గైడెన్స్ ను కళాశాల తరపున అందిం చా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ విశ్వక్సేనారెడ్డి, ప్రాజెక్ట్ కన్వీనర్ నీరజ రెడ్డి, ఏవో కొండారెడ్డి పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల విజయవంతానికి సహకరించండి..

### మండల సమావేశంలో ఎంపిడిఓ రమేష్‌బాబు

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల విజయవంతానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎంపిడిఓ రమేష్‌బాబు పేర్కొన్నారు. పుత్తూరు ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి మునివేలమ్మ అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందాలంటే ఇంటింటి సర్వే దోహద పడుతుందని తెలిపారు. ఈ సర్వే ప్రతి కుటుంబం ఆర్థికంగా సామాజికంగా ప్రతి కులాల పరంగా అన్ని విధాల ఉపయోగ పడుతుందన్నారు. విద్య, వైద్య, నిరుద్యోగ సమస్యలు పరిష్కార మ వుతాయన్నారు. అనంతరం వ్యవసాయాధికారి కోదండయ్య మాట్లాడుతూ రబీకి వేరుశనగ విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని 30 కేజీల బస్తా రూ.1728 చెల్లించాలని, విత్తన శుద్ధి మందులు కూడా ఇస్తామని తెలిపారు. అనంతరం ఉద్యానవన శాఖాధికారి సౌజన్య మాట్లాడుతూ రైతులకు అవసరమైన మామిడి మొక్కలు, పండ్ల మొక్కలు, ఆయిల్ ఫామ్, డ్రాగన్ ఫుడ్, ఉసిరి వివిధ రకాల మొక్కలు ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. పిఆర్ ఏఈ మాట్లాడుతూ గ్రామీణ రోడ్ల నిర్మాణానికి నిధులు ఒక కోటి 60 లక్షలతో మంజూరైన వాటిని మంజూరైన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రజాప్రతినిధులు దగ్గరుండి చేయించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలకు 24 గంటల విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు చేపడుతున్నామని, ఎస్‌సి, ఎస్‌టిలకు 200 యూనిట్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని ఆపై యూనిట్లు నగదు చెల్లించాలని విద్యుత్ ఏఈ జయ సాయి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ తీగలు కిందకి వేలాడుతుంటే, విద్యుత్ పోల్లు మరమ్మతుకు గురైనా వెంటనే తమకు సమాచారం అందిస్తే తక్షణమే స్పందించి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కావాలంటే ఆన్‌లైను ద్వారా దరఖాస్తు చేసుకుంటే ఐదు రోజుల్లో విద్యుత్ కలెక్షన్ ఇస్తారని తెలిపారు. ఉపాధి హామీ అధికారిణి భార్గవి మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులు ద్వారా అంగన్‌వాడీ ప్రభుత్వ భవనాల్లో ఉన్న చోట తాగునీటికి రూ.17 వేలు, మరుగుదొడ్లు, నిర్మాణానికిరూ.36 వేలు నిధులతో నిర్మించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు మునుస్వామి రెడ్డి, విమలమ్మ, ఎంఈఓ తిరుమల రాజు, వైద్యాధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రైం న్యూస్

## ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్

### 23 దుంగలు స్వాధీనం

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** శేషాచలం అటవీ పరిధి రాజంపేట అటవీ ప్రాంతంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేసి, కారుతో సహా 23 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని టాస్క్‌ఫోర్సు అధికారులు తెలిపారు. టాస్క్ ఫోర్సు సీఐ సురేష్ కుమార్ కథనం మేరకు..టాస్క్ ఫోర్సు ఉన్నతాధికారుల సూచనల మేరకు కడప జిల్లా టాస్క్ ఫోర్సు సబ్ కంట్రోల్ ఆర్ఐ చిరంజీవులకు చెందిన ఆర్ఎస్ఐ పి నరేష్ బృందం అన్నమయ్య జిల్లా రాజంపేట పరిధిలోని అటవీ ప్రాంతంలో అటవీ శాఖ సిబ్బందితో కలసి శుక్రవారంకూంబింగ్ నిర్వహించారు. ఎస్ఆర్ పాలెం వద్ద కొంత మంది వ్యక్తులు కారులో ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారని అధికారులు తెలిపారు. టాస్క్ ఫోర్సు పోలీసులు వారిని హెచ్చరించి చుట్టుముట్టగా ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారని, మిగిలిన వారు పారిపోయారన్నారు. వారిలో ఇద్దరు కడప జిల్లాకు చెందిన వారు, ఒకరు తమిళనాడు రాణిపేట జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నామని తెలిపారు. పట్టుబడ్డ ముగ్గురు స్మగ్లర్లపై గతంలోనూ కేసులు వున్నాయని గుర్తించామన్నారు. టాస్క్ ఫోర్సు సీఐ సురేష్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బస్సు ఢీకొని వృద్ధుడు మృతి

**ప్రజాశక్తి - ఓజిలి :** ఆర్‌టిసి బస్సు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఆర్మేనుపాడులో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ కె స్వప్న కథనం మేరకు ఆర్మేనుపాడు గ్రామానికి చెందిన గుంటమడుగు దేవరాజు (65) స్థానిక గ్రామంలోని వివేకానంద విగ్రహం వద్ద నిలుచుని ఉండగా గూడూరు డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు గూడూరు నుంచి ఆర్మేనుపాడు వచ్చి తిరిగి వెళుతున్న సమయంలో బస్సు వెనక్కి వస్తుండగా విగ్రహం వద్ద నిల్చున్న గుంటమడుగు దేవరాజును ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జరిమానా

**ప్రజాశక్తి -తిరుపతి సిటీ :** తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్లపై ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 28 మందిని 4 వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు హాజరు పరిచారు. జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి పదివేలు రూపాయలు చొప్పున 28 మందికి 2లక్షల80 వేల రూపాయలు జరిమానా విధించారు. ఇందులో అధిక మోతాదులో మద్యం సేవించిన ఆటో డ్రైవర్లు నలుగురికి జైలు శిక్ష విధించారు.

## కార్లు, లారీలు ఢీ

### పలువురికి గాయాలు, తృటిలో తప్పిన ప్రమాదం

**ప్రజాశక్తి- పెళ్లకూరు:** మూడు కార్లు, రెండు లారీలు ఢీకొన్న ప్రమాదంలో పలువురికి గాయాలైన సంఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. పెళ్లకూరు మండలంలోని పెన్నేపల్లివద్ద ఉన్న అరవింద్ అపార్టుమెంట్ సమీపంలో నేషనల్ హైవేపై శ్రీ కాళహస్తి నుండి నాయుడుపేట వైపు వస్తున్న టిప్పరు వేగంగా వెళుతూ స్లో అవడంతో విరిగిన కాలుకు వైద్యం చేయించుకుని పుత్తూరు నుండి తిరిగి వస్తుండగా అదుపు తప్పి ముందు వెళ్తున్న టిప్పర్‌ను వెనుక నుండి ఢీకొనడంతో విరిగిన కాలు మళ్లీ విరిగి కారు డ్రైవరు, మహిళ ఇద్దరూ స్పృహ కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వారిని ప్రయివేటు అంబులెన్స్‌లో హాస్పిటల్‌కి తరలించే క్రమంలో నాయుడుపేట నుంచి వస్తున్న మరో కారు వీరిని చూస్తూ డివైడర్‌ను ఢీకొని ముందు వెళుతున్న కంటైనర్‌ను కారు వెనుక నుండి ఢీ కొంది. ఇదే సమయంలో నాయుడుపేట నుంచి వెనుకనే వస్తున్న మరో కారు ఈ కారును బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజైన కారులోఉన్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. ఇలా మూడు కార్లు, రెండు లారీలు ఢీకొనడంతో చుట్టుపక్కల ప్రజలు భయభ్రాంతులయ్యారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గురైన వారిని నెల్లూరు నారాయణ ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు సమాచారం. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రీ రిపబ్లిక్ పరేడ్‌కు మహిళా వర్సిటీ విద్యార్థినులు

విద్యార్థినులను అభినందిస్తున్న విసి ఉమ

**ప్రజాశక్తి - క్యాంపస్ :** మహారాష్ట్ర లోని కేబిసి మహారాష్ట్ర యూనివర్సిటీ జలగాంలో ఈ నెల 12 నుంచి జరిగే ప్రీ రిపబ్లిక్ పరేడ్‌కు శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ విద్యార్థినులు ఎంపిక య్యారు. విద్యార్థినులు ప్రత్యూష, కావ్యను శుక్రవారం ఇన్‌ఛార్జి వీసీ ప్రొఫెసర్ ఉమ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ విద్యావతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాజీహ భాను, గాయత్రి పాల్గొన్నారు.

## నవ భారత్ ఉల్లాస్‌పై శిక్షణ

**ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ:** బిఎన్ కండ్రిగ మండల పరిషత్ కార్యాలయంలో నవభారత్ ఉల్లాస్‌పై స్వచ్ఛంద వాలంటీరు టీచర్లకు శిక్షణ స్థానిక ఎంపీడీవో త్రివిక్రమరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నిరక్షరాస్యతను రూపుమాపాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం నవభారత్ ఉల్లాస్‌కు శ్రీకారం చుట్టిందని, ఇందులో 15 సంవత్సరాల పైబడి నిరక్షరాస్యులైన అందరికీ అక్షరాలు నేర్పిస్తామన్నారు. ఇందు కోసం ముందుకొచ్చిన వాలంటీర్లకు శిక్షణ ఇస్తామన్నారు. వెలుగు ఏపిఎం మునయ్య, ఎంఈఓలు రవీంద్రనాథ్,ముని సుబ్రహ్మణ్యం, ఐసిడిఎస్ అధికారిణి దేవకుమారి, తదితరులు స్వచ్ఛంద వాలంటీరు టీచర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు, స్వచ్ఛంద వాలంటరీలు పాల్గొన్నారు.

## పాఠశాలల తనిఖీ

**ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ:** బుచ్చినాయుడు కండ్రిగ మండలం విఎస్‌పురం పాఠశాలలను ఎంఈవో మునిసుబ్రహ్మణ్యం శుక్రవారం తనిఖీ చేశారు. ఎంపిపి పాఠశాల విద్యార్థినివిద్యార్థులను చదువు, వారి కనీస వసతులను పరిశీలించారు. అనంతరం ఎన్ వి కండ్రిగ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బిఎన్ కండ్రిగ ఉన్నత పాఠశాలలో పర్యటించి విద్యార్థుల చదువులను అడిగి తెలుసుకున్నారు. వారి రోజువారి హోంవర్క్‌ను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు రోజువారి హోంవర్క్ ఇచ్చి ఉదయం పాఠశాలకు వచ్చేటప్పుడు కచ్చితంగా హోం వర్కును చేసుకొని రావాలని తల్లిదండ్రులే బాధ్యత వహించాలని సూచించారు.


**IN THE COURT OF THE HONOURABLE VII ADDITIONAL DISTRICT JUDGE, GUDURU**

**G.O.P.NO : 51 / Of 2024**

( In the matter of the Estate of the minors 1.Budathati Yogya Venkat, S/o.late Kumar, aged 11 years; and 2. Budathati Nikhil, S/o. Late Kumar, Hindu,aged 09 years; both are residing at D.No.1/302/1, West Gudur, Gudur Mandal, Tirupathi District)

(Permission to sell the property of the minors)

Budathati Pushpalatha ...Petitioner

Vs.

Nil ...Respondents

**జనరల్ నోటీసు**

పై నెంబరు పిటీషనరు అయిన Budathati Pushpalatha గారికి మైనరు పిల్లలు అయిన Budathati Yogya Venkat 2. Budathati Nikhil గార్ల తండ్రి అయిన లేట్ Budathati Kumar గారు మరణించినందున ఆయన పేరుతో ఉన్న ఆస్తిలో మైనరు పిల్లలుకు రావలసిన 1/2 నాగమును అమ్ముటకు తమ తల్లీ గారిని గార్డియన్‌గా నియమించమని పై కోర్టులో పిటీషన్‌ను దాఖలు చేయగా ఆక్షేపణలు నిమిత్తం తేది 17-12-2024 దిన వాయిదా ఉన్నది.ఆ రోజు ఉదయం 10.30 గంటలకు ఎర్వకైనా ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోనవలసింది.

**SCHEDULE**

| Description of the Property | Value | Person in prossession of the properties |
|---|---|---|
| SPSR, Nellore Registaration District, Gudur Registration District, Gudur Sub Registration,Gudur Mandal, Gudur Municipality, West Gudur Sy.No.1736, Ward No.1 Eguveerareddypalli Area present Muncipal Elementary School area,D.No.302 southern side, vacant site relating to house bearing D.No.302-3 and bounded by: East : 15 feet wide road ; West : 12 feet wide road ; North : house of D.No.303-2 belonging to Panguluru Padmamma to some extent and compound wall to some extent ; South : Compound wall of House of Mocherla Penchalaiah | Rs.32,55,770/- | Petitioner, her two minor sons Budathati Yogya Venkat & Budathati Nikhil and mother-in - law Budathati Vijayamma |

**ఎమ్.శ్రీనివాసులు,** బి.ఎ,ఎల్.ఎల్.బి
పిటీషనర్ తరపు అడ్వకేట్, గూడూరు
సెల్ : 9441557751